## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్


నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :169 | శనివారం, జనవరి 18, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# తెలంగాణలో సింగపూర్ తరహా విద్యా విధానం

**ఆ దేశ ఐటీఈతో స్కిల్స్ యూనివర్సిటీ ఒప్పందం**

**పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సిలబస్**

**పట్టా పొందగానే ఉద్యోగం దక్కేలా శిక్షణ**

**విద్యా విధానంలో విప్లవాత్మకమన్న సీఎం రేవంత్**

**ఐటీఈ ప్రతినిధులతో సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు భేటీ**

**సింగపూర్ విదేశాంగ శాఖ మంత్రితోనూ సమావేశం**

హైదరాబాద్, జనవరి 17 : కాలేజీలో చదువుతుండగానే విద్యార్థికి ఉద్యోగావకాశం సిద్ధంగా ఉండే విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సింగపూర్‌లో ప్రభుత్వ అధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)లో ఈ విధానం అమల్లో ఉందని, దీనిని రాష్ట్రంలోని సాంకేతిక విద్యాసంస్థల్లో అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో

(మిగతా 2వ పేజీలో)

# మీలో వేగమేదీ?!

**యువ మంత్రుల పనితీరుపై బాబు అసంతృప్తి**

**ప్రజల్లోకి మరింతగా వెళ్లి పనిచేయాలని ఆదేశం**

**మంత్రులు, ఎంపీలు, జోనల్ ఇన్‌చార్జులతో సమీక్ష**

**కొందరు పార్లమెంటు సభ్యుల గైర్హాజరుపై ఆగ్రహం**

**ప్రజాదరణ ఇప్పటికంటే 5 శాతం పెంచేలా లక్ష్యం**

అమరావతి, జనవరి 17 : పాతవారిని పక్కన పెట్టి యువతరం అని కొత్తవారికి మంత్రి పదవుల్లో అవకాశం ఇస్తే వారిలో ఆ వేగం కనిపించడం లేదని సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులు, ఎంపీలు, పార్టీ జోనల్ ఇన్‌చార్జులతో సుమారు 3గంటలపాటు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రుల పనితీరుపై సీఎం నిశితంగా వ్యాఖ్యానించినట్టు సమాచారం. “నా మంత్రివర్గంలో 24మంది మంత్రులు ఉంటే ఆరుగురు గతంలో మంత్రులుగా చేసినవారు ఉన్నారు. 18మందికి మొదటిసారి అవకాశం వచ్చింది. కొత్తవారికి అవకాశం ఇస్తే ఉత్సాహంగా పరిగెత్తుతారని భావించి.. ఇంతమందికి అవకాశం ఇచ్చాను. కానీ, కొంతమందిలో ఆ వేగం కనిపించడం లేదు. అవకాశం రానివారు.. రావడం లేదని బాధపడుతుంటే, వచ్చినవారు ఆ వేగం ఎందుకు చూపించలేకపోతున్నారు? ప్రజల్లోకి దూసుకు వెళ్లడానికి మీకువచ్చిన అడ్డం ఏమిటి? మీ పనితీరు మెరుగు పర్చుకోకపోతే నష్టపోతారు. మంత్రులుగా శాఖపై పట్టుసాధించాలి. అధికారులతో పని చేయించుకోవాలి. మీ జిల్లాలో పార్టీకి నాయకత్వం ఇవ్వాలి. ప్రజల్లోకి ప్రభుత్వం చేస్తున్న మంచిని బలంగా తీసుకువెళ్లాలి. నేను గమనిస్తున్నానని గుర్తించండి. వచ్చేసారి సమీక్ష నాటికి మీ పనితీరులో మార్పు కనిపించాలి” అని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన

(మిగతా 2వ పేజీలో)



# రాష్ట్రంలో దోపిడీ ముఠా తిరుగుతోంది

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణ**

**సీఎం రేవంత్ ఏర్పాటు చేసిన ఈ ముఠా కంపెనీలను బ్లాక్‌మెయిల్ చేస్తోంది**

**అక్రమ వసూళ్లకు పాల్పడుతోంది.. కబ్జాలు, భూదందాలు చేస్తోంది**


**ఇవన్నీ బయటపడతాయనే తప్పుడు కేసులతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**

**ఎన్ని కేసులు పెట్టుకున్నా ప్రజల తరపున ప్రశ్నించడాన్ని ఆపబోమని స్పష్టీకరణ**



‘రాష్ట్రంలో ఆరుగురు సభ్యులతో కూడిన దోపిడీ ముఠా తిరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ముఠా కంపెనీలను బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతోంది. ఈ అక్రమ దందాలు బయటపడతాయనే భయంతోనే మాపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ (పక్కదోవ రాజకీయాలు)కు పాల్పడుతున్నారు. మాపై ఎన్ని కేసులు పెట్టినా ప్రజల తరపున ప్రశ్నించడాన్ని మాత్రం మేం ఆపం. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీల్లో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేంతవరకు వెంటాడుతూనే ఉంటాం..’అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

(మిగతా 2వ పేజీలో)



# నీటి వాటాల్లో అన్యాయం.. బీఆర్ఎస్ వైఫల్యమే!

**రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



# సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి

**సబ్‌ప్లాన్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

# ఏపీ పట్ల మోదీ నిబద్ధతకు రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు: పవన్ కల్యాణ్

**విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం భారీ ప్యాకేజి**

**హర్షం వ్యక్తం చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**ఉక్కు పరిశ్రమ తెలుగువారికి గర్వకారణంలా నిలుస్తుందని ధీమా**



విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం రూ. 11,440 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. వైజాగ్ స్టీల్ ప్లాంటుకు కేంద్రం ప్యాకేజీ ప్రకటించడం చాలా సంతోషకరం అని పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమను నిలబెట్టాలన్న ప్రధాని నరేంద్ర మోదీ నిబద్ధతకు ఈ ప్యాకేజి నిదర్శనమని వివరించారు. ఏపీ అభివృద్ధి పట్ల మోదీ చిత్తశుద్ధికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ప్యాకేజి కేవలం ఓ సంఖ్య కాదని, ఇది వేల కుటుంబాల్లో ఆశలు రేకెత్తించిందని తెలిపారు. కార్మికులు, ప్లాంట్ తో అనుబంధం ఉన్నవారు ప్లాంట్ ను నిలబెట్టుకున్నారని పవన్ వ్యాఖ్యానించారు. “ఆత్మనిర్భర్ భారత్ కల సాకారం క్రమంలో విశాఖ ఉక్కు పరిశ్రమ కూడా ఒకటి. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడ సాగించడమే కాదు... మరింత అభివృద్ధి చెందుతుంది. వికసిత్ భారత్-2047 నిర్మాణంలో తెలుగువారికి గర్వకారణంలా నిలుస్తుంది. కేంద్ర ప్యాకేజీ కేవలం ఆర్థిక పునరుద్ధరణ మాత్రమే కాదు... మన పెద్దలు త్యాగాలతో రాసిన వాగ్దానాన్ని నెరవేర్చడం. విశాఖ ఉక్కు కోసం ప్రాణ త్యాగాలు మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి” అని పవన్ పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి.. నమ్మినబంటు.. ఈ అభినేత్ర!

**చిన్న వయసులోనే పార్టీని నమ్ముకుని...**
**నారా చంద్రబాబు నాయుడుతోనె**
**“శబాస్” అనిపించుకున్న ఏకైక వ్యక్తి..!**

**2010లో మండల అధ్యక్షునిగా...**
**2012లో మండల కార్యదర్శిగా... 2014లో జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేసిన వ్యక్తి ఈ అభినేత్ర..!!**

**రెండు దఫాలుగా కోడూరు ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశించడం.. చిన్న వయసు కదా... నెక్స్ట్ టైం చూద్దాంలే అంటూ చంద్రబాబు నాయుడు వద్ద మాట తీసుకోవడం జరిగినది..!!**

**తెలుగుదేశం పార్టీ కడప జిల్లా మాజీ ఉపాధ్యక్షులు!**
**సి బి ఎన్ ట్రస్ట్ చైర్మన్ ఈ అభినేత్ర!**





**అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్**
**జనవరి 17 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు మండలం ఎక్స్ మండల అధ్యక్షుడు “జి శివయ్య కు” టిడిపి ఎక్స్ ఎంపీటీసీ “ఆదిలక్ష్మి కి” పుట్టిన వ్యక్తి “ఈ అభినేత్ర” ... టిడిపి పార్టీకి /నమ్మిన బంటులు /ఈ కుటుంబం..! అంతేకాక పెనగలూరు మండలంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు మరియు వైయస్సార్ కాంగ్రెస్ వచ్చినప్పుడు ఎన్నో ఒడిదుడుకలుకు తట్టుకొని ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ కోసం పోరాడుతా.. పెనగలూరు మండలంలోని ప్రజల సమస్యలు తెలుసుకుంటూ రాజంపేట నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కోసం పార్టీ కోసం కష్టపడుతూ వారి యొక్క సమస్యలను మరియు కష్టాలను తీరుస్తూ ప్రతి ఒక వ్యక్తికి వారి కష్టాలకు ఇతనికి తెలిసిన సమాధానం చెబుతూ చోటామోటా నాయకులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మరియు ఎలక్షన్ల ఏజెంట్లకు మీకు ఏ సమస్య వచ్చినా ఈ అభినేత్ర ఉన్నాడని ప్రతి ఒక ఇంట్లో మీ పెద్ద కొడుకుగా నాకు తగిన సహాయం చేస్తానని తన వద్దకు వెళ్లి సమస్య చెప్పుకున్న ప్రతి ఒక్కరికి తన ఫోన్ నెంబర్ ఇస్తూ వారికి ధైర్యాన్ని నింపి.. సలహాలు ఇచ్చి పంపడం జరుగుతున్నది, ఇటువంటి వ్యక్తికి తన సేవను గుర్తించి అతనికి ఒక బలమైన ప్రజలకు సేవ చేసే, ప్రజలకు ఉపయోగపడే ప్రజలు కొరకు పాటుపడుతున్న ఈ వ్యక్తికి నామినేటెడ్ పోస్టును... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవ్వాలని తెలుగుదేశం నాయకులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు తెలుగుదేశం ఓటర్లు పెనగలూరు. రాజంపేట.. కోడూరు.. రాయచోటి.. కడప జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.. చిన్న వయసు నుంచే ప్రజలు యొక్క సేవ నా జీవితం అంటూ ప్రజల కొరకు నిత్యం పోరాడుతున్న వ్యక్తికి తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు అన్యాయం చేయని.. ఇటువంటి వారిని గుర్తించి వీరికి మంచి పదవని ఇస్తారని జిల్లా ప్రజలు మరియు విద్యావంతులు మరియు సీనియర్ నాయకులు చెప్పుకొస్తున్నారు...



# మీలో వేగమేదీ?!

ఏడు నెలల స్వల్ప వ్యవధిలోనే అసాధ్యం అనుకొన్న పనులు అనేకం చేశామని చంద్రబాబు తెలిపారు. వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో మంత్రులు అలసత్వంతో వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. “ఆగిపోయిన అమరావతిని పట్టాలెక్కించాం. పోలవరం విధ్వంసం చేశారు. అది కూడా పూర్తి కాగలదన్న నమ్మకం కలిగించాం. విశాఖ ఉక్కుకు కేంద్రం సాయం సాధించాం. వచ్చిన మొదటి నెలలోనే పేదల పింఛన్లు పెంచాం. ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నాం. 7 నెలల్లో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మీలో ఎంత మంది ఈ విషయాలు ప్రజల్లోకి వెళ్లి మాట్లాడుతున్నారు? ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అవగాహన కలిగిస్తున్నారు? మనం చేసిన పనులు చెప్పలేకపోతే ప్రత్యర్థుల దుష్ప్రచారం ప్రజల మనసుల్లోకి వెళ్తుంది” అని చంద్రబాబు అన్నారు.

### ప్రజల సంతృప్తి ఇలా..

కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల సంతృప్తిలో ఏ జిల్లాలో పరిస్థితి ఎలా ఉందో చంద్రబాబు చెప్పారు. కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు మొదటి మూడు స్థానాల్లోనూ, కడప, అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి చివరి మూడుస్థానాల్లో ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవడంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఆయన మార్కులిచ్చారు. మంత్రుల్లో ఫరూక్ చివరిస్థానంలో ఉన్నారు. “సామాజిక మాధ్యమాల వినియోగం పెంచుకోవాలి. మీకు ప్రత్యేకంగా ఉద్యోగులను, పీఆర్వోలను ఇచ్చాను. అయినా కొంతమంది ఇంకా వెనకబడే ఉన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఐటీ రంగంలో పనిచేసి వచ్చారు. ఆయన ర్యాంక్ కూడా సంతృప్తికరంగా లేదు. ఈసారి నాకు మీ నుంచి మంచి ఫలితాలు కనిపించాలి” అని చంద్రబాబు అన్నారు.

### ఇన్‌చార్జి మంత్రులకు మరిన్ని బాధ్యతలు

జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సీఎం తెలిపారు. “మీ జిల్లాల్లో పార్టీ, యంత్రాంగాన్ని సమన్వయం చేసే బాధ్యత మీదే. ఊరికే డీడీఆర్సీ సమావేశాలకు హాజరై తిరిగి రావడం కాకుండా జిల్లాల్లో రాజకీయ పరిస్థితిపై పట్టుపెంచుకోండి. అవసరమైతే మండలస్థాయి వరకు వెళ్లండి. కొత్త ఎమ్మెల్యేలు చాలా తప్పులు చేస్తున్నారు. వారికి ఏది తప్పో చెప్పండి. మీకు మొహమాటం ఉంటే నాకు చెప్పండి. నేను ఏ సమయంలో ఫోన్ చేసినా.. బాధ్యత అప్పగించినా నాకు వెంటనే ఫలితం కనిపించాలి. జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి, ఎంపీ, కలెక్టర్ ఒక బృందంగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి” అని సూచించారు. రేషన్ షాపుల విషయం కోర్టుకు వెళ్లిందని, ఈలోపు ఇన్‌చార్జులను నియమిస్తామని తెలిపారు. ఇకనుంచి పార్టీకి ఎక్కువ సమయం ఇస్తానని, ఈ విషయంలో తేడాను త్వరలోనే చూస్తారని చంద్రబాబు చెప్పారు.

### నేను కఠినంగా ఉండేదాకా..!

సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఇద్దరు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు గంటి హరీశ్, అంబికా లక్ష్మీనారాయణ గైర్హాజరయ్యారు. ఈ విషయంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. “కమిటీ మీటింగులు, ఇతర పనులు పార్టీ పని కంటే మీకు ఎక్కువా? నేను మొదటిసారి ఈ సమావేశం పెట్టాను. ఏ సమావేశం ప్రాధాన్యం ఏమిటో కూడా అర్థం కావడం లేదా? కొందరు ఎంపీలు పార్టీ పనిని పూర్తిగా వదిలేసి తిరుగుతున్నారు. అలాంటి వారిని ఊరుకొనేది లేదు. నేను కఠినంగా ఉండేంత వరకు తెచ్చుకోకండి” అని చంద్రబాబు తీవ్ర స్వరంతో హెచ్చరించినట్లు తెలిసింది.

# రాష్ట్రంలో దోపిడీ ముఠా తిరుగుతోంది

స్పష్టం చేశారు. శుక్రవారం షాబాద్‌లో నిర్వహించిన రైతుదీక్షలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ఆ తర్వాత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ‘రాష్ట్రంలో తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, రోహిణ్‌రెడ్డి, ఫహీం ఖురేే, ఏవీ రెడ్డిలతో కూడిన అలీబాబా అర డజన్ దొంగల ముఠా తిరుగుతోంది. బ్లాక్‌మెయిళ్లు, అక్రమ వసూళ్లతో పాటు కబ్జాలు, భూ దందాలు చేస్తోంది. ఇవన్నీ బయటపడతాయనే తప్పుడు కేసులు పెడుతున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

### పైసా లాభం లేకుండా క్విడ్ ప్రోకో ఎక్కడిది?

కొన్ని రోజులు కాళేశ్వరం, మరికొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ కేసుల పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేసింది. ఇప్పుడు ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణపై ఏమీ లేనటువంటి ఏసీబీ కేసును ప్రజలను డైవర్ట్ చేసేందుకు వాడుకుంటోంది. ఏసీబీ, ఈడీ విచారణలో ఎలాంటి అవినీతి లేదని స్పష్టమైంది. గ్రీన్ కో కంపెనీకి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వల్ల ఒక రూపాయి అయినా లాభం జరిగిందా? ఆ కంపెనీకి ఎలాంటి లబ్ధి చేయనప్పుడు క్విడ్ ప్రో కో అనే మాట ఎలా వర్తిస్తుంది? ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.46 కోట్లలో నయా పైసా అయినా మాకు వచ్చిందా? మాకు జైళ్లు, ప్రభుత్వ వేధింపులు కొత్తకాదు. బీజేపీ%-%కాంగ్రెస్, ఈడీ%-%ఏసీబీ కలిసి ఎన్ని కేసులు పెట్టుకున్నా..నేను ప్రజల తరఫున ప్రశ్నించడాన్ని ఆపబోను. నాపై కేసుల్ని న్యాయపరంగానే ఎదుర్కొంటా. మేం గతంలో చేసిన పెట్టుబడి ప్రయత్నాల ఫలితంగానే రాష్ట్రంలో ఈ రోజు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. కానీ కాంగ్రెస్ హయాంలో పైసా పెట్టుబడి రాలేదు..’అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

### కాంగ్రెస్‌వి ప్రతిచోటా మోసాలే..

‘కాంగ్రెస్ పార్టీ గెలిచిన ప్రతిచోటా మోసాలకు పాల్పడుతోంది. గ్యారంటీల పేరుతో ఓట్ల గారడీ చేస్తోంది. కర్ణాటకలో ఇప్పటికే 15 శాతం బస్సు చార్జీలను పెంచారు. ఇక్కడ స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతు భరోసా పేరుతో మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల తర్వాత భరోసాను ఎత్తేస్తారు. కాంగ్రెస్‌ను ఢిల్లీ ప్రజలు కూడా ముమ్మాటికీ తిరస్కరిస్తారు. అక్కడ ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది.

### రాష్ట్రంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే ఊరుకోం. బడుగు, బలహీన వర్గాల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం. సాగునీటిని అందజేయడంతో పాటు వివిధ పథకాలతో రైతులకు, వ్యవసాయానికి కేసీఆర్ చేసినంత సేవ దేశ చరిత్రలో ఎవరూ చేయలేదు. మా పార్టీకి ఆయువు పట్టుగా ఉన్న రైతన్నల కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తూనే ఉంటాం. విచారణల పేరుతో పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించినా మా పోరాటం ఆపబోం..’అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో సింగపూర్ తరహా విద్యా విధానం

తొలుత పూర్తిస్థాయిలో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు, ఆ తర్వాత ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ లాంటి సాంకేతిక విద్యలో అమలు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సింగపూర్ ఐటీఈ.. పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి, చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణనిస్తుంది. ‘స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్’ అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం 100 ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ లభిస్తుంది. దీనికితోడు ఐటీఈకి 5వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు నేరుగా శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఇప్పటికే అధ్యయనం చేసింది. అక్కడి విధానాన్ని రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి ఇక్కడ అమలు చేయాలని నిర్ణయించింది.

### ఐటీఈతో స్కిల్స్ యూనివర్సిటీ ఒప్పందం

సింగపూర్ ఐటీఈ స్ఫూర్తితో తెలంగాణలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. తన శిక్షకులకు ఐటీఈతో శిక్షణ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం ఐటీఈ ప్రతినిధులతో సమావేశమయ్యారు. వీరి సమక్షంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో.. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉన్న సింగపూర్ ఐటీఈ తమ పాఠ్యాంశాలను (కరికులమ్) తెలంగాణ రాష్ట్రంతో పంచుకోనుంది. ఇక్కడి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు కావాల్సిన సహకారం అందించనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యా విధానంలో ఇదో విప్లవాత్మకమైన నిర్ణయమన్నారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం వస్తుందా, రాదా.. అన్న ఆందోళనలో ఉండే యువతకు తాజా ఒప్పందం శుభవార్త అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పరిశ్రమలకు నైపుణ్యమున్న మానవ వనరులు లభిస్తాయని పేర్కొన్నారు. ఐటీఈ ప్రతినిధులతో భేటీ అనంతరం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వానికి సింగపూర్ ఐటీఈ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. పారిశ్రామిక రంగంలో సింగపూర్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని సీఎం రేవంత్ కొనియాడారు.

# సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి

## సబ్‌ప్లాన్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలులో భాగంగా ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులను నూరు శాతం ఖర్చు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేటగిరీలవారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలా వెల్లడించాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సబ్‌ప్లాన్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో ఈ నెల 23న నిర్వహించబోయే సమావేశానికి హాజరు కావాలని శాఖాధిపతులను ఆదేశించారు. బడ్జెటేతర నిధుల వ్యయంలోనూ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అనే సంపూర్ణ సమాచారం అందించాలని సూచించారు. సబ్‌ప్లాన్ అమలుకు సంబంధించి గత ఎనిమిదేళ్లలో క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసి సెస్ రూపొందించిన నివేదికపై ఈ సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

### అటవీ భూముల్లో వాణిజ్య పంటలు

అటవీ భూముల్లో వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్తు వినియోగించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాణిజ్య పంటలతోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పంటలతో ఆదివాసీ, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మూసీ పునర్జీవనం పథకంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి, వారికి వడ్డీ లేని రుణాలు అందించాలని సూచించారు. స్వయం ఉపాధి కింద పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సీనియర్ ఐఏఎస్ అధికారులు వికాస్ రాజ్, దాన కిషోర్, ఎన్.శ్రీధర్, శరత్ పాల్గొన్నారు.

# నీటి వాటాల్లో అన్యాయం.. బీఆర్ఎస్ వైఫల్యమే!

## రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే పదేళ్లుగా కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సాగునీటి శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. న్యాయమైన నీటి వాటా దక్కించుకోవడంలో బీఆర్ఎస్ సర్కారు ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తాజా తీర్పుపై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఆయన సుదీర్ఘ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణలో ఉన్న పరీవాహక ప్రాంతం, ఆయకట్టు ఆధారంగా వాటాలు పెరగాలని తొలినుంచి కాంగ్రెస్ పార్టీనే పోరాటం చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన కొద్ది నెలలకే 2015 జూన్‌లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందని గుర్తుచేశారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల్లో తెలంగాణకు 299, ఏపీకి 512 టీఎంసీల నీటిని వాడుకునేలా ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మండిపడ్డారు. ఆ చీక టి ఒప్పందంతోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కృష్ణా జలాల్లో ఏపీకి 70 శాతం, తెలంగాణకు 30 శాతం వాటా మేరకు ఒప్పుకుని బీఆర్ఎస్ అన్యాయం చేస్తే.. తెలంగాణకు 70 శాతం వాటా రావాలనే వాదనను లేవనెత్తింది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ నిలదీసినందుకే సెక్షన్ 3 అంశం తెరపైకి వచ్చిందని చెప్పారు. గత ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కేంద్ర ప్రభుత్వం టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్)కు ఓకే చెప్పింది తప్ప.. ఇందులో బీఆర్ఎస్ గొప్పతనమేమీ లేదని అన్నారు. నదీ జలాల వాటాలను తేల్చకుండా జాప్యం జరగడంలో బీఆర్ఎస్ ప్రధాన దోషి అని నిందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్రిజేశ్ ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు చేయాలని కేంద్రంపై ఒత్తిడి పెంచామని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్‌కు ఆయన పలు ప్రశ్నలు సంధించారు.

# మున్సిపాలిటీల్లో అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి సమీక్షించిన ఎంపీ మహేష్ కుమార్**



ఏలూరు, జనవరి 17: మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి చింతలపూడి, జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్లతో ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఎంపీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రూ.12 కోట్ల ఆదాయం కలిగిన జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని గ్రేడ్ -2 నుంచి గ్రేడ్ -1 గా వర్గోన్నతి కల్పించాలని పంపిన నివేదిక ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని కమిషనర్ కె.వి రమణ ఎంపీ మహేష్ కుమార్ కు వివరించారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సాధ్యమైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణానికి రూ. 80 కోట్లతో, సెంట్రల్ లైటింగ్, పార్కుల అభివృద్ధి, ఇతరత్రా పనులు చేపట్టేందుకు రూ.50 కోట్లు, చింతలపూడి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ.42 కోట్లు, కొయ్యలగూడెం నగర పంచాయతీలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ స్పష్టం చేశారు.

# ప్రతి రైతునూ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేయండి




దొనకొండ జనవరి 17 జనసముద్రం:మండలం లో పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు వివరాలని ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీ నారాయణ రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు.నిన్న ఈరోజు ఇండ్ల చెరువు, మంగిన పూడి రైతు సేవా కేంద్రాల పరిధిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో రైతులతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ ప్రతి రైతు సిబ్బంది తో సహకరించి పేర్లు నమోదు చేయించకోవాలని రైతులని కోరారు. ఆధార్ నెంబర్ మాదిరి ప్రతి రైతుకి ప్రత్యేక సంఖ్య ని కేటాయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఐడి నంబర్ కేటాయించటం జరుగుతుందని తెలిపారు.గ్రామ వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటను కల్పించనున్నారు. అర్హులు: భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు నమోదు చేసేందుకు కావలసినవి : రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, చరవాణి నంబర్. ప్రయోజనాలు: అర్హులైన రైతులను గుర్తించటం, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూ ఆధారిత చెల్లింపులు అయినటువంటి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, పంటల బీమా,పంట నష్టపరిహారం, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించుట మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో రెండు గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహయకులు విన్ని బాబు రాధిక పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నటరత్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి



రాయచోటి – జనసముద్రం న్యూస్ జనవరి,17 రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఉదయం 9గంటలకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు ఎన్టీఆర్ గారి విగ్రహానికి ఫ్లులమాల వేసి,ఘననివాళులు అర్పిస్తారు. అనంతరం మాసాపేటలో వేంపల్లి రోడ్డు సర్కిల్ నుండి బయలుదేరి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని వేదఆశీర్వాదం పొందుతారు.అక్కడ అభిమానులు ప్రసాద్ బాబు గారి జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. తదుపరి గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయం(ప్రీతం లాడ్జి )లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిభిరాన్ని ప్రారంభిస్తారు, కావున ఈకార్యక్రమాలకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సుగవాసి కుటుంబ అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా కోరుకుంటున్నాము.

## నేడు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

### మండల నాయకుడు యనమల మదన్మోహన్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 17

లక్కిరెడ్డిపల్లి మండలం స్థానిక టిడిపి కార్యాలయంలో 18-01-2025 వ తేదీ ఉదయం 10:30 గంటలకి రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాను సారం "కీ శ్రే " స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ గారి 29 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి లక్కిరెడ్డిపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళు లర్పిస్తారు. కావున ఈ కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, మండిపల్లె అభిమానులు, ప్రజలు హాజరు అయి కార్యక్రమన్ని జయప్రదం చేయాలనీ కోరుతున్నాము



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ టిడిపి నాయకులు మౌర్య రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 17 ప్రజా సమస్యల పరిష్కరానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు టిడిపి నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్య రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో భూ సమస్యల అధికంగా ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే వేసవికాలంలో నేటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు గ్రామాలలో బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే ప్రతి సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితుల నుంచి టీడీపీ నాయకులు మౌర్య రెడ్డి అర్జీలు స్వీకరించారు.

## షేక్ అబ్దుల్ ఖాదర్ జ్ఞాపకార్థం ఎన్ ఆర్ ఐ నుండి కుమారుడు అన్నదానం



ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ జనవరి 17ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కడప జిల్లా రాజంపేట వాస్తవ్యులు కీర్తిశేషులు షేక్ అబ్దుల్ ఖాదర్ జ్ఞాపకార్థం ఎన్నారై కువైట్ ప్రాంతంలో ఉన్న వారి కుమారుడు షేక్. మహబూబ్ బాషాఓబులవారిపల్లె మండలంలోని ముక్కా వారి పల్లె జాతీయ ప్రధాన రహదారి నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో పాపిరెడ్డిపల్లి పెద్దఓరంపాడు రాళ్లచెరువు పల్లి మూడు ప్రధాన గ్రామాల మధ్యన కొలువై ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న దాన ఆశ్రమం కుల మతాలకు అతీతంగాకులం: షేక్,మతం: ముస్లిం అయిన షేక్ మహబూబ్ బాషాతండ్రి జ్ఞాపకం ప్రత్యేక అన్నదానం జరిపించారు ప్రదేశం : నిత్య అన్న. సమర్పణ ఆలయంజీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంవివరాలలోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కడప జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం వాస్తవ్యులు, కీర్తిశేషులు షేక్ అబ్దుల్ ఖాదర్ గారి జ్ఞాపకార్థంవారి కుమారుడు ఎన్.ఆర్.ఐ ప్రాంత నివాసులు షేక్. మహబూబ్ బాషా, (ఎన్నారై) అనగా కువైట్, ప్రాంత ప్రస్తుత నివాసులు షేక్ మహబూబ్ బాషా తండ్రి జ్ఞాపకార్థం

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లె జాతీయ ప్రధాన రహదారి నుండి 2.5కీ, మీ దూరంలో ఉన్న అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు, వృద్ధ మహిళలకు, వృద్ధ పురుషులకు, దివ్యాంగులకు అనగా వికలాంగులకు, బాలలకు బాలికలకు, మరియు బాటసారులకు 17-01-2025 ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం, మూడు పూటలా జరిపించారు ఉదయం ఆల్పాహారం తో ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు గొప్ప అన్నదాన కార్యక్రమం కొనసాగింది దాదాపు 140 మంది పైబడి ఆకలి తీర్చుకున్నారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ఎంతమంది ఆకలి తీర్చిన షేక్ మహబూబ్ బాషా కుటుంబానికి ఆ అల్లా తోడు నిండుగా జీవితకాలమందు ఉండాలని ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అల్లా దైవం ద్వారా తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య మాట్లాడుతూ ఇలాగే ఎవరైనా దాతలు అన్నదానం చేయదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను అన్నారు 970 310 575 5,9030068619, 8501005384, 7382868619, 9440883354,7893603901,7386101853,




## రైతులు ప్రోక్యూర్మెంట్ మెంట్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఏవో నిర్మల దేవి.

పుల్లల చెరువు,జనవరి 17 , జనసముద్రం న్యూస్.

కంది వేసిన రైతులందరు రైతుసేవాకేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ప్రోక్యూర్మెంట్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.నిర్మలాదేవి అన్నారు.మండలం లోని మల్లపాలెం,యం ద్ర పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నిర్మలాదేవి మాట్లాడుతూ,ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఎక్కువగా ఉన్నందున నివారణా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ ఎకరాకు 100 గ్రాములు లేదా ఫ్లూబెండా మైడ్ ఎకరాకు 100 గ్రాములు స్ప్రే చేయాలని ఆమె సూచించారు.ఎంఐఎవో రామయ్య మాట్లాడుతూ,ప్రతి రైతు డ్రిప్ పరికరాలను 90 శాతం రాయితీ తో పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఎలు ప్రశాంత్,రాంబాబు,విహెచ్ఏ రాజశేఖర్ నాయక్ పాల్గొన్నారు.



## యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి మంత్రి లోకేష్ అభినందనలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 17 జనసముద్రం న్యూస్

అమరావతి:- ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్ లో అసమాన ప్రతిభను కనబరిచిన ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు వాడి సత్తా చాటిన నితీష్ ను మంత్రి లోకేష్ అభినందించారు. రాష్ట్రంలో యువ ఔత్సాహక క్రీడాకారులకు నితీష్ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నితీష్ ను మంగళగిరి చేనేత శాలువా, జ్ఞాపికతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీ చాలా బాగుందని అన్నారు. అయితే అందులో క్రికెట్ ను కూడా చేర్చి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. నితీష్ వెంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్ తదితరులు ఉన్నారు.

## నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పర్యటన వివరాలు



దొనకొండ జనవరి 17 జనసముద్రం : తేదీ : 18-01-2025 అనగా రేపు శనివారం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టపాటి లక్ష్మి పర్యటన వివరాలు 1. ఉదయం : 10.00 గం లకు ముండ్లమూరు టౌన్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తారు. 2. ఉదయం : 11.00 గం లకు తాళ్లూరు టౌన్ లోని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు 3. మధ్యాహ్నం : 12.00 గం. లకు దర్శి టౌన్ గడియార స్థంభం వద్ద ఎన్టీఆర్ విగ్రహం మరియు కీ శే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొంటారు 4. 1.00 గం లకు దొనకొండ టౌన్ లోని ఎన్టీ ఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు 5. 1.30 గం లకు కురిచేడు టౌన్ లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం లో పాలొంటారు. 6. సాయంత్రం 6.00 PM కీ ముండ్లమూరి మండలం, కెల్లంపల్లి పంచాయతీ లోని బసవాపురం గ్రామం లో నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొంటారు కావున మీడియా సోదరులు ఈ ప్రోగ్రామ్ ని కవర్ చేయవలసినదిగా మనవి. ఇట్లు....డాకర్ గొట్టిపాటి లక్ష్మీ,తెలుగుదేశం పార్టీ కార్యాలయం, దర్శి నియోజకవర్గం.



## గ్రామాలలో అభివృద్యే లక్ష్యమంటున్న పామిడి ఇంచార్జ్, గుమ్మనూరు ఈశ్వర్

జనసముద్రం న్యూస్ జనవరి 17 ( పామిడి ) పామిడి పట్టణం లో పర్యటించిన గుమ్మనూరు ఈశ్వర్ కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి టీ తాగుతు సరదాగా ముచ్చటించారు, ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నుండి పామిడి మండలం లోని పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, వచ్చే నెలలో తాను పామిడి మండలం లోని ప్రతి పల్లెకు వస్తానని మీ మీ పంచాయతీ లలో జరిగిన అభివృద్ధి మరియు జరగాల్సిన అభివృద్ధి గురించి స్వయంగా తెలుసుకుని వీలైనంత త్వరగా పరిస్కారం చూపిస్తానని ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు.మండలం మరియు పట్టణం లో జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్ రెడ్డి జింకల సంజీవ్ కుమార్ , బొమ్మ మోహన్ ,పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాయంకాలం క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మాజీ ఎంఎల్ఏ ఆర్. రమేష్ కుమార్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ జనవరి 17 :

ఏరోజుకారోజు సాయంకాలం దిన పత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ శు క్రవారం మాజీ ఎంఎల్ఏ ప్రస్తుత వైసిపి అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి లోని ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయంకాలం పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వార్తా కథనాలు రాయడంతో పాటు నిజాలను నిర్భయంగా తెలియచేస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తోందన్నారు. సామాన్యులను ఆలోచింప చేసి ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. 24 సంవత్సరాల నుండి ఏ రోజు వార్తలు ఆరోజు సాయంకాలానికి ప్రచురణ చేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు అధికారుల, నాయకుల, ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ ప్రతి ఏడాది క్యాలెండర్లను విడుదల చేయడం ఆనందదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర రెడ్డి, రవిరెడ్డి,రాజేంద్ర, రవి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నార్ను

## నవ్యాంధ్ర కాపు ( బలిజ ) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 17

లక్కిరెడ్డిపల్లి టౌన్ లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణంలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి (పుట్టినరోజు)వేడుకలు నవ్యాంధ్ర కాపు( బలిజ)సంఘం ఆధ్వర్యంలోజరిగాయి. సంఘం గౌరవాధ్యక్షులు కడియాల వెంకటప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు రాజుగా సుపరిపాలన అందించడమే కాకుండా, ఈయన పాలనలో రత్నాలును రాశులుగా పోసి అమ్మేవారని , కాలాలతో సంబంధం లేకుండా మాసంలో మూడుసార్లు వర్షాలు పడేవని కొనియాడారు. ఈయన మంచి కవిగా , రచయితగాను, కళాకారుడు గాను, బహుముఖ ప్రజ్ఞ శాలి గాను శ్రీ వెంకటేశ్వర స్వామి వీరభక్తుడు గాను, స్వామివారికీ భూములను, బంగారు ఆభరణాలను చాలా దేవాలయాలకు కానుకలుగా ఇచ్చాడని తిరుమల గుడి అభివృద్ధికి ఎంతో దోహద పడారన్నారు. ఈయన ఆంధ్ర,తమిళనాడు కర్ణాటక రాష్టాలలో ఇక దేవాలయాలు నిర్మించి అభివృద్ధి చేయడమే కాకుండా, ఈయన ఆస్థానంలో అష్టదిగ్గజ కవులను ఏర్పాటుచేసి ఎన్నో సాంస్కృతి కార్యక్రమాలను జరిపేవారని అలాగే పేద ప్రజల కోసం అనేక చెరువులు బావులు తటాకాలు తవ్వించి పేదల దాహార్తిని తీర్చారన్నారు .అంతేకాకుండా బలిజల అభివృద్ధిలోను ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర కాపు బలిజ సంఘం కోశాధికారి



యనమల విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీకాంత్, కార్యదర్శి గంట వెంకట కృష్ణయ్య, కట్టమీద ఆంజనేయులు, టీచర్ ఏవి సుబ్బరాయుడు, శంకరయ్య, గంట డొనీ చరణ్, రమణ, నవ్యాంధ్ర కాపు బలిజ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## :శ్రీ కోదండ రామాలయంలో వార్షిక ధనుర్మాస ఉత్సవాల.... అన్న సమారాధన ప్రారంభించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.

జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి. 17.

శ్రీ కోదండ రామాలయంలో వార్షిక ధనుర్మాస ఉత్సవాల.... అన్న సమారాధన ప్రారంభించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములివేద పండితులు ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే...స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి...అన్నదానం భగవంతుడు మెచ్చే కార్యక్రమం...గుడివాడ శ్రీ కోదండ రామస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ, సుఖ సంతోషాలతో జీవించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.గుడివాడ పట్టణం ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల శ్రీ కోదండ రామాలయంలో 80వ వార్షిక ధనుర్మాత్సవాలు వైభవోపేతంగా ముగియడంతో... శాంతి నిమిత్తం శుక్రవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు.ముందుగా శ్రీ కోదండ రామచంద్రస్వామి వారికి, అన్నదాన మహా కుంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన... ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వేద పండితులు వేద ఆశీస్సులు అందించి.... అన్న సమారాధన ప్రసాదాన్ని అందచేశారు.అనంతరం దేవస్థానం కమిటీ పెద్దలతో కలిసి... ప్రజలకు సమారాధన ఆహారాన్ని ఎమ్మెల్యే వడ్డించారు. అన్ని దానలకెల్లా అన్నదానం గొప్పదని, దైవ కార్యక్రమంలో అన్నదానం చేయడం భగవంతుడు మెచ్చే కార్యక్రమమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. గత 80 ఏళ్లుగా దేవస్థానంలో ఎంతో వైభవంగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల ముగింపు అన్న సమారాధనలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. శ్రీ కోదండ రామచంద్రస్వామి వారి దీవెనలు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ప్రజానీకంపై ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.పదివేల మందికి నేడు సమారాధన ఏర్పాట్లు చేశామని దేవస్థాన కమిటీ



పెద్దలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయ కమిటీ అధ్యక్షుడు డొక్కు రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, మాజీ ఎంపీపీ గుత్తా చంటి, టిడిపి నాయకులు కడియాల గణేష్, చేకూరు జగన్మోహన్రావు, సయ్యద్ గఫార్, దేవస్థాన కమిటీ పెద్దలు రాయపురెడ్డి రాజేంద్ర ప్రసాద్, దారపురెడ్డి వెంకన్న, మెరుగుమోల రామకృష్ణ, సీతారామయ్య, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శంగా రిక్కీ జీవన్ హలోనెన్

**చిన్న గ్రామం నుండి ఢిల్లీ వరకు ఎదిగిన వైనం...**

**చిన్నప్పటినుండి కలలుగన్న పైలట్ కోరికను సాధించిన రిక్కీ జీవన్ హలోనెన్**

**పైలెట్ ట్రైనింగ్ కోసం కృష్ణుని పాలెం గ్రామం నుండి ఢిల్లీ చేరుకున్న రిక్కీ**

గోకవరం జన సముద్రం న్యూస్ జనవరి 17.పుత్రుడు పుట్టగానే వచ్చే సంతోషం కంటే ఆ పుత్రుడు ప్రయోజకుడయినప్పుడు వచ్చే సంతోషం అంతా ఇంతా కాదు..అది వర్ణించలేనిది. ఇటువంటి సంతోషకరమైన క్షణాలు టిడిపి నేత గోకవరం మండలం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు కుటుంబంలో వెల్లు వెరుస్తున్నాయి. గ్రామ పెద్దలు, ప్రజలు,స్నేహితులు అభినందనలతో కృష్ణుని పాలెం గ్రామంలో ఆనందాలు వెలువరిస్తున్నాయి. స్వతహాగా సేవా కుటుంబంలో పుట్టి పెరిగిన రిక్కీ జీవన్ తన తండ్రి కన్నబాబు ఆశయాలకు అనుగుణంగా ఎదిగిన వైనం యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచింది. ఉభయగోదావరి జిల్లాలలోనే కాదు ఇటు వైజాగ్ నుండి విజయనగరం వరకు ఇటువంటి ఘనత సాధించింది ఒకరో ఇద్దరో ఉన్నారంటే అది ఆషామాషీ విషయం కాదు. పైలెట్ ను సినిమాలలో హీరోల రూపంలో మాత్రమే సామాన్యులు చూస్తుంటారు .. చిన్న గ్రామం నుండి ఢిల్లీ వరకు ఎదిగి, నిన్నటి వరకు మన పక్కనే ఉన్న రిక్కీ జీవన్ హెూలోనెన్ ఒక్కసారిగా ఫ్లైట్ నడపడమంటే ఎంతో గర్వంగా ఉందంటున్న తోటి యువత. మద్రాస్ ఎస్సార్ఎమ్ యూనివర్సిటీలో ఏరో స్పేస్ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసినప్పటికీ,కరోనా కష్టకాలంలో తన తండ్రి చేసే సేవా కార్యక్రమాలలో స్వయంగా రిక్కీ జీవన్ హెూలోనెన్ పాల్గొని కూరగాయలు, కిరాణా, మందులు అందించిన




వైనం మండలంలో ప్రజలు మరువలేనిది. రిక్కీ జీవన్ అందరితోటి ఎంతో గౌరవం మర్యాదలతో మసలుకోవడం తల్లిదండ్రుల నుండి నేర్చుకున్న సంస్కారమేనని గ్రామస్తులు నోట మాట. ఏరో స్పేస్ పూర్తి చేసిన రిక్కీజీవన్ కు ఇండిగో విమాన సంస్థలో పైలట్ గా అవకాశం రావడంతో ట్రైనింగ్ కోసం తన తల్లిదండ్రులతో ఢిల్లీ చేరుకుని ఇండిగో విమాన సంస్థలో జాయిన్ కావడం జరిగింది. ఇదే విషయంపై గ్రామస్తులతో పాటు, స్నేహితులు,కూటమి నాయకులు, పార్టీలకు అతీతంగా ఇతర నాయకులు, అధికారులు కన్నబాబుకు,రిక్కీ జీవన్ హలొనెన్ కు శుభాకాంక్షలు అందజేయడం జరిగింది.

## తప్పిపోయిన నలుగురు చిన్న పిల్లలను గంట వ్యవధిలోనే వారి తల్లితండ్రులకు అప్పగించిన పోలీసులు

జనసముద్రం న్యూస్ జనవరి 17 ( పామిడి )

తప్పిపోయిన నలుగురు చిన్న పిల్లలను గంట వ్యవధిలోనే పట్టుకొన్న అనంతపురము పోలీసులు,పెద్దవడుగూరు గ్రామం ఎస్సీ కాలనీ కి చెందిన అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న విజయశ్రీ, వయస్సు 39 సంవత్సరాలు, భర్త ఖాసీం వలి, మహిళ తన పిల్లలు అయిన చిన్న మహమ్మద్ తబ్రెజ్ 6 సంవత్సరాలు, కూతురు మమ్మీ 4 సంవత్సరాలు, చిన్న కూతురు శాన్వి 1½ సంవత్సరాలు లతో అదే గ్రామానికి చెందిన ఎస్సి కాలనీ కి చెందిన పిల్లలు బాలాజీ 12 సంవత్సరాలు, సూరి బాబు 12 సంవత్సరాలు మరియు శివరాం 13 సంవత్సరాలు లతో కలిసి శుక్రవారం రోజున కనిపించకుండా పోయారని విషయం పై గార్లదిన్నే పోలీసు స్టేషన్ చేరుకొని 4 పిల్లలు కనపడలేదని ఫిర్యాదు చేయగా వెంటనే గార్లదిన్నే పోలీసు స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ అయిన గౌస్ మహమ్మద్ బాష, తన పై అధికారులకు సదరు విషయమును తెలిపి దర్యాప్తు ప్రారంభించినారు. దర్యాప్తు జరిగిన విధానం,ఈ విషయం లో అనంతపురము జిల్లా ఎస్పీ,పి.జగదీష్ ఉత్తర్వులు మేరకు, అనంతపురము రూరల్ సడీపీవో, అయిన టీ.వెంకటేష్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనంతపురము నగరము మరియు జిల్లా అంతటా వీహెచ్పీఎస్, సిబ్బందిని అలెర్ట్ చేసి వెంటనే వెహికల్ చెకింగ్ ప్రారంభించమని ఆదేశించగా వెహికల్ చెకింగ్ లో భాగంగా పామిడి సీఐ. యుగంధర్ మరియు సిబ్బంది సదరు పిల్లలను పామిడి టౌన్ హైవే రోడ్డు స్పీడ్ బ్రేకర్స్ వద్ద ఆటో లో ప్రయాణిస్తున్న పిల్లలను



గుర్తించి సదరు ఆటొ ని ఆపి 4 పిల్లల్ని పామిడి పోలీసు స్టేషన్ కి తీసుకొని రావడం జరిగినది.తరువాత పిల్లల తల్లి తల్లితండ్రులకు విషయమును తెలియపరిచి వారు స్టేషన్ కి వచ్చిన తరువాత పిల్లల్ని వారికి అప్పగించడం జరిగినది.ప్రశంసల పై ప్రత్యేక బృందాలను జిల్లా ఎస్పీ పి.జగదీశ్ పోలీస్ అధికారులను అభినందించారు.

# ముస్తాబైన కేతేశ్వర స్వామి కంకాలమ్మ ఆలయ పనులు

**వైభవంగా వెలుగుతున్న వీర్లగుట్ట**

**పండగ సందర్భమైనప్పటికీ ప్రత్యేక దృష్టితో ఆలయ పనులు పూర్తిచేసిన**

**ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు**

**తెలిపిన మహేంద్ర సభ్యులు**





ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 17 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మహేంద్రుల అతిపెద్ద జాతర అయినటువంటి మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొనకల్ పట్టణం లో అయినటువంటి వీర్లగుట్టకు వెలసిన స్వయంభు కేతేశ్వర కంకాలమ్మ ఆలయం అయినటువంటి దేవస్థాన జాతర పనులు పూర్తి అవ్వడానికి సిద్ధంగా



ఉన్నాయి ఈనెల 19 ఆదివారం రోజున శ్రీ కంకాలమ్మ కేతేశ్వర స్వామి దేవుళ్ళ మహా జాతర ఉన్న సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ రాష్ట్రస్థాయి నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొనబోతున్నరు, ఈ మహా జాతరకు, ప్రజలు అత్యధిక సంఖ్యలు రాబోతున్న సందర్భంగా ఆలయాన్ని తొందరగా ముస్తాబు పనులు పూర్తిచేసిన ఆలయ కమిటీకి మహేంద్ర బంధువర్యులు పట్టణ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ అనంతపురం గంగమ్మ జాతర వేలంపాట వాయిదా



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 17

లక్కిరెడ్డిపల్లె మండలం జనసముద్రం న్యూస్ జనవరి 17 మండలము అనంతపురం గ్రామంలో ఉండే శ్రీ శ్రీ గంగమ్మ దేవస్థానం నందు కొన్ని వేలంపాటలు పూర్తి అవగా మిగతావి టోలిగేట్.తలనీలాలు.టెంకాయలు, పూజ సామాగ్రి. షామి యాణ ములు. తలనీలాలు కు సంబంధించిన వేలం పాట యందు సరైన వేలం పాటలు రానందువలన 25.01. 2025 తేదీకి వాయిదా వేశామని ఒక ప్రకటనలో ఆలయ ఈవో కె శ్రీనివాసులు తెలియజేశాడు

## నిరుద్యోగుల అభ్యర్థన మేరకు దరఖాస్తు గడువును మరో వారం పొడిగించిన మాచర్ల ఎమ్మెల్యే.




జన సముద్రం న్యూస్ మాచర్ల జనవరి 17.

నిరుద్యోగుల అభ్యర్థన మేరకు, ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారి సూచనల మేరకు ఇంత చక్కటి అవకాశాన్ని ఏ ఒక్కరూ కూడా కోల్పోకూడదు అనే సదుద్దేశంతో మరో వారం రోజులు అనగా 25/01/2025 వరకు దరఖాస్తు గడువు పొడిగించడమైనది. కావున ప్రతి ఒక్కరూ ఈ చక్కటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. మాచర్ల నియోజకవర్గాన్ని నిరుద్యోగ రహిత ప్రాంతంగా చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్న మన గౌరవ శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారు తిరుపతిలోని ప్రముఖ ప్రఖ్యాత అమర రాజా కంపెనీ యాజమాన్యంతో చర్చించి ఉపాధి కల్పనకు కృషి చేయడం జరిగింది. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగం చేయాలని సంకల్పం ఉన్నవారు మాత్రమే ఈ కింది లింక్ మీద క్లిక్ చేసి 25/01/2025 వ తేదీ లోపు మీ వివరాలు సమర్పించండి.గమనిక: కేవలం టైంపాస్ కోసం ఫామ్ పూర్తి చేయవద్దు.



## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ

గోకవరం. జనసముద్రం న్యూస్ జనవరి 17:

విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గత కొన్నేళ్ళుగా ప్రతి శుక్రవారం స్థానిక దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయం వద్ద 50 కేజీల పులిహోర, డ్రైవర్స్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయం, అలాగే గాదేలపాలెం గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, ఏజెన్సీ దేవీపట్నం మండలం ఇందుకూరు పేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయం వద్ద పులిహోర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేస్తున్నారు. శుక్రవారం కూడా యధావిధిగా ఆయా ఆలయాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామస్థులు, భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని, రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం దేవాలయాల వద్ద సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, దేవి చౌక్ కమిటీ సభ్యులు, సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## ఏసీబీకి చిక్కిన డిండి ఆర్ఐ



జనసముద్రం జనవరి 17: డిండి :-

నల్లగొండ జిల్లా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న నేనావత్ శ్యాంనాయక్ శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పడమటి తండాకు చెందిన పాండు తన కూతురుకు సంబంధించిన కల్యాణలక్ష్మి చెక్కు విషయంలో ఆర్ఐ 10,000 రూపాయల లంచం డిమాండ్ చేసి,5000 రూపాయలను తన నివాసంలో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు శ్యామ్ నాయక్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.వృత్తిరీత్యా పాండు ఆటో నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు.కళ్యాణలక్ష్మి చెక్కు విషయంలో ఫైలు పై సంతకం చేయకుండా పాండును శ్యాంనాయక్ రెండు సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్నట్లు,గతంలో కూడా పీఏ పల్లి ఆర్ఐగా పని చేస్తున్న సమయంలో సస్పెండ్ అయినట్లు సమాచారం.




## టి ఎస్ ఎస్ ఓ డివిజన్ అధ్యక్షుడిగా రహీముద్దీన్

జనవరి 17 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టి ఎస్ ఎస్ ఓ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన రహీముద్దీన్ ను తెలంగాణ సామాజిక స్టూడెంట్ అండ్ సేవా ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలకొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో శుక్రవారం టి ఎస్ ఎస్ ఓ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా రహీముద్దీన్ ను ఏకగ్రీవంగా నియమిచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా రహీముద్దీన్ మాట్లాడుతూ ప్రతి సమస్య పైన పాలుపంచుకునే విధంగా నా యొక్క కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అన్నారు. టి ఎస్ ఎస్ ఓ ఆర్గనైజేషన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా నియమించినందుకు టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలకొండ లక్ష్మణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ నాయకులు క్రాంతి కుమార్, వికేందర్ రెడ్డి,సీలం సైదేశ్వర్ ,విష్ణు ఖాజు , తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను

# 30 రోజుల్లో పంపిణీ చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తాం

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ హెచ్చరిక



యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 30 రోజుల్లో ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదలను గుర్తించి పంపిణీ చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.శుక్రవారం సిపిఎం పట్టణ కార్యాలయంలో పోచంపల్లి పట్టణ కమిటీ సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి పది సంవత్సరాలు కాలంలో ఏల్లదీసి ఒక్కరికి కూడా ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేసి ఇవ్వలేదని,నిర్మాణం చేసిన ఇండ్లను కూడా పంపిణీ చేయలేదని అన్నారు.పోచంపల్లి పట్టణ పరిధిలో కొన్ని ఇళ్లను నిర్మాణం చేసి కూడా ఎందుకు పేదలకు పంపిణీ చేయలేదో అని అన్నారు.నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్న నూతన ఇండ్లు ఇవ్వకపోగా గత ప్రభుత్వం పూర్తి చేసిన ఇండ్లను కూడా ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మాటలతో కాలమెల్లదిస్తున్నదని అన్నారు. పోచంపల్లి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అరహాత కలిగిన వారికి కాకుండా కొంతమందికి డబ్బులు తీసుకుని ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి చర్చ జరుగుతుందని అట్లకాకుండా ఇల్లు లేని నిజమైన పేదలకు ఈ 30 రోజులలో మౌలిక సమస్యలు కల్పించి పంపిణీ చేయాలని లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో నిజమైన పేదలకు గుర్తించి ఇండ్లను పంపిణీ చేస్తామని నర్సింహ తెలియజేశారు.ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు వడ్డెపల్లి యాదగిరి అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశము పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రామిరెడ్డి,బుగ్గ లక్ష్మయ్య,పోన్నమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐఆర్సిఎస్ ఆధ్వర్యంలో... కేన్సర్ నిర్ధారణ కొరకు ఉచిత వైద్య శిబిరాలు





జన సముద్రం న్యూస్ జనవరి 17 (భద్రాచలం) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో శుక్రవారం వరకు ఉచితంగా 903 మందికి కంటి ఆపరరేషన్లు ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సారథ్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంకు ఎ. శ్రీరాములు, జనరల్ సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్రశాఖ ముఖ్య అతిధిగా పాల్గొని కళ్ళజోళ్ళ పంపిణీ చేసి ఈ కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాదారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల పేద గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలంలో కేన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేక వైద్యశిబిరాలు ఐఆర్ స్ఎస్ భద్రాచలం ఆధ్వర్యంలో చేపడతామని, అదే విధంగా ఐఆర్ఎస్ఎస్ రక్తనిధి కేంద్రానికి కావలసిన ఆధునిక పరికరాలు అందజేయుటకు చర్యలు చేపడతామని అన్నారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న యస్. వెంకటపుల్లయ్య, భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. అనంతరం డా. ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమమును నిర్వహించినారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఇప్పటివరకు వరకు 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందిని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలి పా రు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, రొటేరియన్ కె. అబ్రహం, జి. సుధాకర్రావు, డా.ఆర్.నారాయణ, గోళ్ళ భూపతిరావు, లయన్ పి. సీతారామిరెడ్డి, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



జన సముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట మండలంలో10 లక్షల వ్యయంతో నిర్మించబోయే బ్రిడ్జి నిర్మాణం.5 లక్షలతో నిర్మించే కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారుముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు.కొత్తకావడిగుండ్ల గ్రామంలో స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంటును ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలు మత్తు పదార్థాలు మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు క్రీడలవల్ల శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచే వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు తల్లిదండ్రులు వారి పిల్లలు చెడుమార్గాల వైపువెళ్లకుండా పర్యవేక్షిస్తూ చక్కగా చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు.ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని మైనర్లకు మోటార్ సైకిళ్ళు కొనిచ్చేముందు తల్లిదండ్రులు ఆలోచన చేయాలన్నారు రోడ్డు ప్రమాదం సంభవిస్తే అనుకోని అనార్థాలు జరుగుతాయని జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు.పర్యటనలో భాగంగా పలు గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇంటింటి సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ నెల 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం భూమిలేని కుటుంబాలకు సంవత్సరానికి 12,000 /రైతు భరోసా పథకంలి వ్యవసాయ భూములకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి సంవత్సరానికి 12,000 /-,ఆహారభద్రత కార్డులుఅర్హత కలిగిన ప్రతిఒక్కరికీ నూతనంగా రేషన్ కార్డుల మంజూరు.ఇందిరమ్మ ఇండ్లుఅర్హులైన ప్రతి ఒక్కరికీ రాబోయే 4 సంవత్సరాలలో విడతల వారీగా ఇండ్ల నిర్మాణం ఒక్కొక్క కుటుంబానికి 5లక్షలతో పక్కా ఇళ్లు ఇచ్చే పథకాలు ప్రజలకు అందిస్తున్నామని అన్నారు, నాయకులు, కార్యకర్తలు,పార్టీఅభిమానులు ప్రజలమధ్యన ఉంటూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను వివరించాలన్నారు.కోయరంగాపురం గ్రామంలో 10 లక్షలతో నూతనంగా నిర్మించబోయే బ్రిడ్జ్ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.అనంతారం గ్రామంలో 5 లక్షలతో నిర్మించే కల్వర్ట్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.వేదాంతపురం, కేశప్పగూడెం గుర్రాలచెరువు మూడు గ్రామపంచాయతీలకు ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 60 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాలను ప్రారంభోత్సవం చేశారు.మండలంలో అనారోగ్యంతో ఇబ్బంది పడేవారికి ఇటీవల మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. సుంకపల్లి వీరభద్రరావు. నండ్రు రమేష్. కూనా సింహాచలం. పొట్రు రామారావు. గడ్డం వెంకటేశ్వరరావు. కూన చిన్నారావు. సంగీత సత్యనారాయణ. దాది వెంకటేశ్వరరావు. పైడి లవరాజు. కాశీ.కాలాస్త్రి. మండల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభం

### పోలీస్ శాఖలో విధులను నిర్వర్తించే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి :డిఎస్పీ రెహమాన్



జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమయ్యింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు. నుండి 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమంలో పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను ఏఆర్ సిబ్బందికి అందించనున్నారు.పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని డిఎస్పీ రెహమాన్ ఈ సందర్భంగా అన్నారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాధ్యతగా పనిచేయాలని తెలిపారు.రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు.పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణలో పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### శిక్షణ పొందిన యువతి యువకులకు సర్టిఫికెట్లు అందజేత



సంస్థ చైర్మన్ ఎన్.కిషోర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో వివిధ ట్రేడులలో శిక్షణ పొందిన యువతి-యువకులకు శుక్రవారం నాడు సంస్థ చైర్మన్ ఎన్ కిషోర్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు.రెమిని స్ట్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో సంస్థలో బేసిక్ బ్యూటీషియన్,సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ టైలరింగ్ లో యువతి యువకులకు శిక్షణ ఇవ్వడమైంది.వీరికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పిఎస్-ఎస్ఆర్ లక్ష్మి,శిక్షణ అధికారి విహారికృష్ణ,కంపెనీ ప్రతినిధులు సూర్యనారాయణ రాజు, నారాయణమూర్తి, పద్మజ పద్మజ,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



### గజగట్లపల్లి లో ముగిసిన కబ్బాడ్డి వాలీబాల్ టోర్నమెంట్





జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 16 మెదక్ జిల్లా:

గజగట్లపల్లి గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ క్రీడలు శుక్రవారం ముగిసాయి. కబడ్డీ వాలీబాల్ రెండు ఆటలో విజయం సాధించిన రాహుల్ గౌడ్ టీంకు 9000 నగదు, కబడ్డీ, వాలీబాల్ రన్నర్ గా నిలిచిన బాబు, శ్రీకాంత్ లకు 2000 చొప్పున అందించారు. రాహుల్ గౌడ్ టిం 4000 రూపాయలను గ్రామంలోని దేవా ఆలయానికి అందించారు. క్రీడలను నిర్వహించిన నిర్వాహకులు కరుణాకర్, తుమ్మల శ్రీకాంత్ లను గ్రామస్తుల అభినందించారు. విజేతలకు మాజీ సర్పంచ్ మినారవీందర్, సత్యాగౌడ్, వెంకన్న బాబు, దశరథం, శంకర్ ,వెంకట్, రాజగౌడ్, వెంకటయ్య, యాదగిరి, రాజగౌడ్, బుషణం,వెంకట్ తదితరులు బహుమతులను అందించారు.



# మెదక్ ఎంపీ రఘునందరరావు కి ఆహ్వానం

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 16 మెదక్ జిల్లా:


గౌరవనీయులు మెదక్ ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు అన్న గారిని సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి శివ, గజ్వేల్ బీజేపీ యువ నాయకులు సురేష్ గారు, జగన్ నాయక్, స్వాతి, దేవ్ గారు కల్సి ఆదివారం రోజున మన ఖాజాపూర్ గ్రామంలో చేసే పైలట్ ప్రాజెక్ట్ (ఆవుల దానం) గోదానం కార్యక్రమం గురించి వివరించి చెప్పడం జరిగింది మనం చేస్తున్న కార్యక్రమాల గురించి తెల్సుకొని మన ఫౌండేషన్ సభ్యులను అభినందించి గోదానం కార్యక్రమానికి తప్పకుండ వస్తాను అని తెలియజేశారు





# జనసముద్రం న్యూస్ మేడ్చల్

# మల్కాజ్గిరి రోడ్ల విస్తరణ జరుగుతుంది



బీజేవైఎం కార్యకర్తలు స్పందించడం జరిగింది. బీఫ్ అమ్మడం జరుగుతుంది దీని విషయంలో అడ్డుకోవడం జరిగింది ఈ తోపులాటలో ముస్లింలకు హిందువులకు ఘర్షణ జరిగింది దీని విషయంలో ప్రభుత్వము స్పందించాలి... దీనిని వెంటనే తొలగించాలని హిందూ సంఘాల వాదన.. నాయకులు దీని మీద స్పందించిన వారు బిజెపి కార్యకర్తలు నర్సింలు అన్న



### గ్రామపంచాయతీ కార్యదర్శిపై దుండగుల దాడి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.17,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ ఆలేరు మండలం శారాజిపేటకు చెందిన రాజశేఖర్ మోటకొండూరు మండలం చాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పై శుక్రవారం గుర్తుతెలియని ఐదుగురు దుండగులు దాడి చేశారు రేషన్ కార్డుల సర్వే కోసం చాడ గ్రామానికి బైక్ పై వస్తుండగా పిట్టలగూడెం చౌరస్తా వద్ద రాగానే పెట్రోల్ అయిపోయిందని రాజశేఖర్ బైక్ ఆపి అతనిపై ఐదుగురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు.పశువులు మేపుతున్న వ్యక్తి గమనించి అరవడంతో దాడి చేయడానికి వచ్చిన వ్యక్తులు అక్కడ నుంచి పరారయ్యారు.గాయపడిన పంచాయితీ కార్యదర్శిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# శ్రీ గట్టు మైసమ్మ జాతర పనులను పరిశీలించిన ఏసిపి,మున్సిపల్ చైర్పర్సన్

**-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఏసిపి చక్రపాణి,మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్**







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.17)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ లో ఈనెల 19వ తేదీన ఆదివారం గ్రామ దేవత అయిన శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం రోజు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పనులు పరిశీలించిన మల్కాజ్ గిరి ఏసీపీ చక్రపాణి,ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా అమ్మవారిని దర్శించుకొని ప్రతేక పూజలు చేసి అనంతరం ఆలయ చుట్టూ ప్రక్కల పరిశీలించడం జరిగింది అని,ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర సందర్భంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవంచానియా సంఘటనలు జరకకుండా ఉండేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని,ఆకాతయులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని,ఉన్నత అధికారులతో చర్చించి ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా చూడాలని,పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలనీ తెలుపడం జరిగింది అని,అదేవిధంగా గొడవలు,దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు జరుగా కుండా పోలీస్ అధికారులకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగింది అని,ప్రజలు కూడా పోలీస్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు,ఆలయ అధికారులకు,ప్రతి ఒక్కరు సహకరించి అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐ పరశురామ్,ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి,కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్,మేకల పద్మారావు,జహంగీర్,కుతది రవీందర్,ఉత్సవ కోమిటీ అధ్యక్షుడు ఎర్రోళ సత్యనారాయణ,మాజీ డైరెక్టర్ బొక్క జంగారెడ్డి,అంజి,పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు,ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ నూతన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సేవల పునఃప్రారంభం



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 17:జిల్లా అభివృద్ధి, సమన్వయం మరియు మానిటరింగ్ కమిటీ (DISHA) సమావేశంలో జరిగిన చర్చల ప్రకారం అందించిన సూచనల మేరకు జిహెచ్ఎంసి హాల్, వెంకటాపూర్ లో ప్రస్తుతము పనిచేస్తున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించే పిల్లలు, గర్భిణీలు, మరియు వృద్ధులకు ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం చర్యలు తీసుకుంది.అల్వాల్ లో నూతనంగా నిర్మించిన భవనంలో వైద్య సేవలను పునఃప్రారంభించి, అన్ని రోగులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథ్ స్వామి ప్రకటించారు.ఈ సౌకర్యంలో పిల్లలు, గర్భిణీలు, మరియు వృద్ధులకు మరియు సామాన్య ప్రజలకు అవసరమైన వైద్య సేవలను సౌకర్యవంతమైన విధానంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు అని పేర్కొన్నారు .జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నది మరియు అల్వాల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలని ప్రజలను అభ్యర్థించారు.

# మంచిర్యాల్ జిల్లా ఆర్డి ఓకు వినతి

**ఇల్లు లేని వారికే ఇళ్లస్థలాలు కేటాయించండి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా ప్రాంతా జిల్లా అధ్యక్షులు జాడి దేవరాజ్**





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 17 జన్నారం మండలం చింతగూడ గ్రామ పంచాయతీ లోని పాపమ్మగూడ సర్వేనెంబర్ 81/1 లోని 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఫారెస్ట్,రెవిన్యూ జాయింట్ సర్వే జరిపించి ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల డి ఆర్ ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ మాట్లాడుతూ.. చింతగూడ గ్రామపంచాయతీ లోని పాపమ్మగూడ భూమి సర్వే నెంబర్ 81/1 లోని 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని గత 20 సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలు అనేకసార్లు పంచాయతీ సెక్రటరీ ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ గార్లకు అనేకసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కలిసిన ప్రతిసారి ఫారెస్ట్, రెవెన్యూ జాయింట్ సర్వే చేస్తామని చెప్పి మాట ఇస్తూ కాలయాపన చేయడం జరుగుతుంది. పేద ప్రజలు ఇళ్ల కిరాయిలు కట్టుకోలేక అధికారుల చుట్టూ తిరుగుతు వారి ఇబ్బందులు తెలియజేస్తూనే ఉన్నారు . బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో తీసుకొచ్చిన పథకంలో ఇప్పటికైనా ఇదే సర్వే నెంబర్లో గల ఇందిరమ్మ ఇంటి పథకంలో పేద ప్రజలకు ఇల్లు కేటాయించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పురంశెట్టి బాపు, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సాజిద్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు సికిందర్, చింతగూడ గ్రామస్థులు పోడేటి మల్లేష్, సామల పోసవ్వ, కుశనపల్లి రజిత, కూచన విజయ, దొంతుల నాగలక్ష్మి, జెల్లా నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఆకర్షిస్తున్న వాట్సాప్ నయా అప్‌డేట్.. ఇకపై వాటి షేరింగ్ మరింత సులువు

ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ వినియోగం పెరగడంతో ప్రతి ఒక్కరి ఫోన్‌లో వాట్సాప్ అనేది తప్పనిసరి యాప్‌గా ఉంటుంది. భారతదేశంలో వాట్సాప్ వినియోగదారులు కొన్ని కోట్ల సంఖ్యలో ఉన్నారు. వాట్సాప్ కూడా ఎప్పటికప్పుడు వినియోగదారులను ఆకట్టుకోవడానికి నూతన ఫీచర్లను పరిచయం చేస్తుంది. వాట్సాప్ ప్లాట్‌ఫారమ్‌లో వినియోగదారులు ఎలా ఇంటరాక్టింగ్ విధానాన్ని మెరుగుపరచడానికి వాట్సాప్ ఓ కొత్త అప్‌డేట్‌ను ఇటీవల లాంచ్ చేసింది. మెసేజ్‌లను మరింత సౌకర్యంగా పంపుకోవడానికి, చాట్‌లలో షేర్ చేసిన ఫోటోలు, వీడియోల కోసం కెమెరా ఎఫెక్ట్‌లను జోడించే ఫీచర్‌ను లాంచ్ చేసింది. వాట్సాప్ వినియోగదారులు ఇప్పుడు 30 విభిన్న ఫిల్టర్‌లు, బ్యాక్‌గ్రౌండ్‌లు, విజువల్ ఎఫెక్ట్‌లను పంపే ముందు వాటిని మెరుగుపర్చుకోవచ్చు. ఈ ఫీచర్ గత సంవత్సరం వీడియో కాల్‌ల కోసం వాట్సాప్ రూపొందించిన టూల్స్

## నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాలి : జాడి శ్రీనివాసరావు నేత.

జన సముద్రం న్యూస్, మణుగూరు, జనవరి 17.ఏజెన్సీ నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాలని, ఏజెన్సీ నేతకాని కులస్తులకు ఉచితంగా వ్యవసాయ బోర్లు వేయాలని, ఏజెన్సీ నేతకాని జీవన విధానం పై అధ్యయనం చేసేందుకు హైకోర్టు రిటైర్డు జడ్జి చే అధ్యయన కమిటీ ఏర్పాటు ,చేయాలని కోరుతూ పినపాక నియోజక వర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి జాడి శ్రీనివాసరావు నేత వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ఆదేశాల మేరకు మా నియోజక వర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి నేతకాని సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగిందని మా కులం ప్రత్యేకమైనది అని, ఏజెన్సీ లో పుట్టి, పెరిగి ఇదే మట్టిని నమ్ముకుని, అడవిలో తిరుగుతూ దుంపలు,గడ్డలు, అడవి పండ్లు, ఫలాలు ఏరుకుంటూ, అమ్ముకుంటూ తిని బ్రతికినమని, అటవీ ఉత్పత్తిలపై ఆధారపడి కోపిరి గడ్డితో నులక తయారు చేయడం, కంక బొంగులతో తట్టలు, బుట్టలు చేసిన చేనేతలమని, ,అడవి పత్తితో దొడ్డు దారం చేసి, దొడ్డు బట్టలు నేసిన నేతకాని కులస్తులమని, అడవిలో దొరికే నార తో తాళ్ళు పేనిన చేనేత కులస్తులస్తులని, కాలం మారినా కొద్ది చేతి వృత్తులు కనుమరుగు అయ్యాయని, చేను ,చెలకలు తయారు చేసుకొని వ్యవసాయ కూలీలుగా మారమాని, తరాలు మారినా మా తల రాతలు మారడం లేదని నమ్ముకున్న. భూమికి హక్కులు లేక, చస్తూ బ్రతుకున్న మని, ఇదే ప్రాంతంలో పుట్టిన మాకు ఏజెన్సీ చట్టాలలో భాగస్వామ్యం చేయకుండా, అప్పటి ప్రభుత్వాలకు తీరని అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఏజెన్సీలోని నేతకాని కులస్థుల చేను, చెలకలకు వ్యవసాయ బోర్లు ఉచితంగా వేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.



## సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 16 మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట పట్టణంలో శుక్రవారం సర్వేను అదనపు కలెక్టర్ నాగేష్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న సర్వేలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా అంశాల కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సర్వే ఆధారంగా 21 నుండి 23 వరకు గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.



## మోకు దెబ్బ క్యాలెండర్ విడుదల తెలంగాణ (మోకుదెబ్బ) గౌడ సంఘం

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జనవరి 17

జన్నారం :తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ ) 2025 క్యాలెండర్ ను తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ ) జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గౌడ కులస్తులు రాజకీయంగా ఎదుగాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉన్న చోట్ల పోటీచేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ రాష్ట్ర కార్య దర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వొళ్ళలా నర్సాగౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పొనకల్ గౌడ సంఘ ప్రెసిడెంట్ పోడేటీ సతీష్ గౌడ్, మండల గౌడ సంఘ%శీ% ప్రెసిడెంట్ మూల భాస్కర్ గౌడ్,పొనకాల్ మాజీ సర్పంచ్ జక్కు బుమేష్, మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్య కారణాలతో మహిళ ఆత్మహత్య

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికీ చెందిన నాంపల్లి సూరవ్వ (55) అల్సర్, కడుపు నొప్పి, ఇతర అనరోగ్య కారణాలతో తేదీ: 16.01.2025 రోజున ఉదయం 02 గంటల ప్రాంతంలో గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన కుటుంబ సభ్యులు 108లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరించారు. మధ్యానం చికిత్స పొందుతూ మరనించినారు. ఇట్టి విషయంపై మృతిరాలి కుమారుడు నాంపల్లి మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తెలియజేసారు.



## సీఎంఆర్ఎఫ్ తో భరోసా

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్(:

చొప్పదండి నియోజకవర్గంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. అనారోగ్యంతో బాధపడుతూ, ప్రమాదాల్లో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 90 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 28,50,306/- ఆర్థిక సహాయం మంజూర అయింది. శుక్రవారం గంగాధర మండలం మధురానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తాళ్ల శ్రీనివాస్ కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ మధు, రుద్ర మల్లేశం, మహేష్, శంకర్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్, మ్యాక వినోద్, రెండ్ల రాజిరెడ్డి, శ్రీధర్, ఆనంద్, ప్రభాకర్, వేముల అంజి , రోహిత్ రెడ్డి, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలను అభివృద్ధి పరంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 17, (జన సముద్రం న్యూస్) ఉట్నూర్ :- గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా నెరవేరుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూరు మండలంలోని దంతన్ పల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ, నీటి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని పక్కగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావు, ఆర్టీఏ జిల్లా సభ్యులు దూట రాజేశ్వర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్,మాజీ సర్పంచ్లు భీమన్న, జగదీష్, కాంగ్రెస్ నాయకులు దాసండ్ల ప్రభాకర్, రాజేష్, మహేందర్, గ్రామ పటేల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాటరాయుళ్ల పట్టివేత

జనసముద్రం న్యూస్, జైపూర్ జనవరి 17: జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామ శివారులోని ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్టు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తెలిపారు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు టేకుమట్లలోని ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు 1)ఉసేటి వెంకట్రావ్ తండ్రి శ్రీరాములు,54సంవత్సరాలు,కులం ఎస్సి మాల ,వృత్తి సూపర్ వైసర్ కృష్ణా నగర్, ఎన్టిపిసి,2)ఇందుకూరి కృష్ణం రాజు తండ్రి సన్యాసి రాజు,50 సంవత్సరాలు,కులం క్షత్రియ,వృత్తి వ్యాపారం,కృష్ణా నగర్,3)బొబ్బిలి పరమేష్ తండ్రి నర్సయ్య, 45సంవత్సరాలు, ఎస్సీ మాల,వృత్తి ప్రైవేట్ జాబ్,కూకట్ పల్లి,హైదారాబాద్,4) ధర్మాజి లక్ష్మణ్ తండ్రి రాజ నర్సయ్య కులం ఎస్సి,వృత్తి ఫిషింగ్ వ్యాపారం , జంగాల పల్లి, ఎన్టిపిసి 5) కుల సంతోష్ తండ్రి రాజ గౌడ్ ,వయసు 42,కులం గౌడ్,వృత్తి తెల్ల కల్లు వ్యాపారం ,అంతర్గాం లను అదుపులోకి తీసుకున్నట్టు 20వేల40 రూపాయల నగదును ఐదు సెల్ ఫోన్లు పేక మొక్కల నుస్వాధీనం చేసుకున్నట్టు , తదుపరి చర్యల నిమిత్తం నిందితులను జైపూర్ పోలీసు స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు.